అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ పింఛన్

రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ హేమసుందరరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం పేదరికమే ప్రామాణికంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేస్తోందని, ప్రభుత్వం పింఛన్లు తొలగిస్తుందనే దుష్ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, మాసాహెబ్‌పేట సర్పంచ్ ప్రతినిధి సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. గురువారం మాసాహెబ్‌పేట పంచాయతీలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ. 250లు చొప్పున ప్రతీ సంవత్సరం ప్రభుత్వం పింఛను సొమ్ము పెంచుకుంటూ వచ్చారని, ఈక్రమంలో 2023 నూతన సంవత్సరం సందర్భంగా రూ. 2500 నుంచి రూ 2750లు పెంచిన సామాజిక పింఛన్‌తో పాటు నూతనంగా మంజూరైన పింఛన్లు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తూ రాష్ట్ర ప్రజల్లో సంక్షేమ సారథిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. నవరత్నాలలో 99 శాతం హామీలను ముఖ్యమంత్రి అమలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తుంటే టీడీపీ నాయకులు పింఛన్లు పీకేసారంటు తప్పుడు ప్రచారాలు చేయటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో చింతాడ విజయకుమారి, గురువెళ్ళి మోహిని, గంగరాపు శ్రీరాములు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4 రైస్ మిల్లులు సీజ్

విశాలాంధ్ర-మందస : మండలంలో 4 రైస్ మిల్లులను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీలు కట్టకపోవడంవల్ల మండలంలోని రైతులు అవస్థలు పడుతున్నట్లు సమాచారం అందడంతో జె.సి నవీన్ మిల్లులను పరిశీలించారు. కార్మికులతో వేతన ఒప్పందం జరగకపోవడంతో బ్యాంకు గ్యారెంటీ కట్టలేదని మిల్లర్లుల చెబుతున్నప్పటికీ సంబంధిత మిల్లుల్లో ప్రైవేటు వ్యాపారాలు చేస్తుండడంతో జాయింట్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్లు, సత్యసాయి మోడరన్ రైస్‌మిల్లు, సాయి కమల మోడరన్ రైస్‌మిల్లు, వాసుదేవా రైస్‌మిల్లులను సీజ్ చేశారు. సంబంధిత మిల్లులకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జె.సి వెంట డిఎస్‌వో డి.వి రమణ, ఆర్డీవో సీతారామ్మూర్తి, తహశీల్దార్ పాపారావులు ఉన్నారు.

1.50 లక్షల సచివాలయ ఉద్యోగవకాశాలు : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-పలాస: దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి సచివాలయ వ్యవస్థ ద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం చారిత్రాత్మకు నిర్ణయమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువార పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి గతంలో ఎన్నడు లేని విధంగా పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. వ్యవస్థల్లో అవినీతిని సమూలంగా నిర్మూలిస్తున్నారని, ఈ విషయాన్ని విద్యార్థులే క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం జాబ్ క్యాలెండరు అంటూ మాట్లాడుతున్న ప్రతిపక్షాలు వారి పాలన కాలంలో ఒకేసారి 1.50,000 ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పుడైనా సాధ్యమైందా అని ప్రశ్నించారు. ప్రపంచ మార్కెట్లో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని కనుక్కొని సాధించుకునేందుకు ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్దంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మధు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుని పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం పాత్రునివలస గ్రామానికి చెందిన బలగ శ్రీనివాస్ రావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకుని యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు వారి స్వగృహంలో పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఆయనతోపాటు బాణాల గాంధీ, దాలినయుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యం : సర్పంచ్ పూడి

విశాలాంధ్ర-కవిటి: నిరుపేద విద్యార్థులకు ఆదుకోవడం లక్ష్యంగా శ్రీ చింతామణి ట్రస్ట్ (హైదరాబాద్) వారు ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులకు అందజేస్తున్నారని మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి చింతామణి ఆలయం వద్ద కవిటి పంచాయతీ చిన్న ఎర్రగోవింద పుట్టుగ గ్రామ నిరుపేద విద్యార్థిని ఎర్ర మీనా ఒంగోలు కిమ్స్ నర్సింగ్ కాలేజీ లో నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న నేపథ్యంలో ఉన్నత చదువులకు చేయూతగా శ్రీచింతామణి ట్రస్ట్ హైదరాబాద్ వారు అందజేసిన 20వేలు రూపాయలు కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతులమీదుగా చింతామణి ట్రస్ట్ సభ్యులు మీనాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు, పోల్లాయి ఉమామహేశ్వరరావు, వైయస్సార్ రమణ, మొగిలిపూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని, ఈఓఆర్డీ హనుమంతు శశిభూషణరావు అన్నారు. మలగాంలో చట్టబద్ధమైన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మలగాం పంచాయతీలో ఇంటింటికి మంచినీటి కుళాయిలు నిర్మాణం జరుగుతున్నాయని, అభివృద్ధి పథకాలకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం మలగామ పంచాయతీలో నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ ప్రతినిధి సూరాడ వెంకటేష్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, వీఆర్వో ఇప్పిలి చిరంజీవి పంచాయతీ కార్యదర్శి గోవింద్, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ అధికారిగా మందస మహిళ

విశాలాంధ్ర-మందస: కష్టపడి చదివితే లక్ష్యం చేరుకోవచ్చునని నిరూపించింది ఓ వివాహిత. లక్ష్య సాధనలో ఏమాత్రం వెనుకంజ వేయని ఆమె ఏకంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారిణిగా ఉద్యోగం సంపాదించారు. మందస మండలం పితాతొళి గ్రామానికి చెందిన లఖినాన రాధాకృష్ణ, శ్యామల దంపతుల కుమార్తె చింతాడ అంజనా సుప్రియ సామాన్య కుటుంబానికి చెందినవారు. ఆర్.బి.ఐలో ఉద్యోగాలకు ఈఏడాది మార్చి 28న నోఫిటికేషన్ విడుదలవ్వగా సుమారు లక్షా 50 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 236 మంది మాత్రమే ఉత్తీర్ణలయ్యారు. ఫస్ట్ ఫేజ్ పరీక్ష బెంగుళూరులో మే 28న, సెకెండ్ ఫేజ్ భువనేశ్వర్‌లో జూన్ 25న, తుది ఇంటర్వ్యూ ఆగస్టు 30న కోలకత్తాలో జరిగాయి. వీటన్నింటిలో అంజనా సుప్రియ ప్రతిభ కనబర్చడం ద్వారా ఆలిండియా స్థాయిలో 131 ర్యాంక్ సాధించారు. దీంతో ఆర్‌బిఐ గ్రేడ్-బి అధికారిణిగా ఉద్యోగం పొందారు. జనవరి 16న బెంగుళూరులో విధుల్లో చేరనున్నారని, ఆమెను పలాస ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వైడి జవహర్, రవి, శ్రీదేవిలు అభినందించారు.

మం'ఛీ' నీరు

విశాలాంధ్ర- సరుబుజ్జిలి : శ్రీకాకుళం జిల్లాలో మంచినీళ్లు పేరుతో విషాన్ని అమ్ముతున్నారు. సరుబుజ్జిలి మండలంలో 2 లీటర్ మంచినీళ్ల బాటిల్ కొని దాని లేబిల్ చింపితే లోపల ఇంకో ఎక్సపైరీ లేబిల్ ఉండడం విశేషం. అధికారులు నీళ్ల ప్యాకింగ్ కంపెనీలో జరిగే అక్రమాలపై నిఘా పెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. మీరు నీళ్ల బాటిల్ కోనేటప్పుడు మోసపోకుండా చింపి చూసుకోవాలిసిందే.

ఈనెల 30 నుంచి శ్రీమహాలక్ష్మి తల్లి జాతర

విశాలాంధ్ర-రణస్థలం: ఉత్తరాంధ్ర ఇలావేల్పు కమ్మ సిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడురోజులు జరగనుందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని కమ్మసిగడాంలోని శ్రీ మహాలక్ష్మి తల్లి కమ్మవారి కళ్యాణ మండపం లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా జాతర సక్రమంగా జరిపించేందుకు జాతర మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుచేసి ఎవరు ఏ పనులు చెయ్యాలి, కల్చరల్ ప్రోగ్రాం, జాతర అభివృద్ధి తదితర పలు అంశాలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెలిచేటి రామకృష్ణ, వి.తేజ, వి.రాజశేఖర్, మన్నె లక్ష్మిప్రసాద్, వెలిచేటి పాల్గుణరావు, సురేష్‌కుమార్, మురళిధర్, రాయుడు, వి.జె.ఎస్.ఎల్.పి. మౌళి, గురాల జగన్నాధరవు, మన్నె కృష్ణానందం తదితరులు పాల్గొన్నారు.

కొక్కిలిపుట్టుగలో ఏకసభ్య కమిషన్ పర్యటన

విశాలాంధ్ర-కంచిలి: మండలంలోని కొక్కిలిపుట్టుగలో గురువారం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యుడు ఐ.శామ్యూల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు మాట్లాడారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన కుల ద్రవీకరణ పత్రాలు మంజూరు కాక, తమ పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని కుల సంఘ ప్రతినిధులు, మహిళలు కమిషన్ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమకు ఎస్టీ ధృవ పత్రాలు మంజూరు చేశారని, తర్వాత నిలుపుదల చేయడంతో ఎటువంటి రిజర్వేషన్లకు నోచుకోక తమ బిడ్డల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే బి అశోక్, జెడ్పి చైర్పర్సన్ పిరియా విజయలు సైతం ఇక్కడి వాస్తవ పరిస్థితులను కమిషన్ ఎదుట తెలియజేశారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు విషయంలో న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ హైమావతి, అధికారులు, బెతుకుల సంఘ ప్రతినిధులు డాక్టర్ జగబంధు, రజినీకాంత్, మోహన్ మజ్జి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-సోంపేట : శ్రీకాకుళం జిల్లా జైభీంసేన సోంపేట మండల కార్యవర్గం ఎన్నికలు గురువారం సిర్ల మాధవరావు పర్యవేక్షణలో ఏకగ్రీవంగా జరిగాయి. మండల శాఖ గౌరవ అధ్యక్షునిగా బసవల శ్రీనివాసరావు, అధ్యక్షులుగా గమింగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా హర్షవర్ధన్, కోశాధికారిగా నగిరి లీలారాణి, ప్రధాన సలహాదారునిగా సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా చింతా సాయికుమార్, డిస్క రవి, తెంబూరు కాళిదాసు ఎన్నికైనట్లు జిల్లా శాఖ అధ్యక్షులు నగిరి మోహనరావు, ఉపాధ్యక్షులు దుక్క ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సర్కారు నియంతృత్వంపై నిప్పులుచిమ్మిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పొందూరు: రాష్టంలో జగన్ రెడ్డి సర్కార్ స్వతంత్రోద్యమ కాలంనాటి చట్టాన్ని బయటకు తీసి, ప్రజా హక్కుల కోసం ఎదుర్కొని పోరాడే ఉద్యమాలను అణచివేయడానికి చేస్తున్న సర్కారు నియంతృత్వ పాలనపై టిడిపి శ్రేణులు నిప్పులా చెలరేగే నిరసన నిర్వహించారు. మండల కేంద్రమైన పొందూరు అంబేద్కర్ జంక్షన్ వద్ద జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆదేశాల మేరకు, రాష్ట్ర టిడిపి పిలుపుని ఆచరిస్తూ, మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన అడ్డుకోవడానికి చీకటి జీవోలు అడ్డం పెట్టుకుని అవలంబిస్తున్న ప్రభుత్వ వైఖరిపై గురువారం టిడిపి పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసనగా నినాదాలు హోరెత్తించారు. జగన్ నియంతృత్వ ధోరణిని గోరికట్టాలని ఆగ్రహ వ్యక్తంతో మండిపడ్డారు. సీఎం డౌన్ డౌన్, కుప్పం గడ్డ-చంద్రబాబు అడ్డా, సైకో పాలన పోవాలి-సైకిల్ పాలన రావాలి, ఇదేమి రాజ్యం-దొంగల రాజ్యం-దోపిడి రాజ్యం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. నల్ల రిబ్బన్లతో కళ్ళకు గంతలు కట్టి వినూత్న నిరసన ప్రదర్శన చేస్తూ, జగన్ రెడ్డి విడుదల చేసిన చీకటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి రోడ్డుపై జగన్ రెడ్డి రాక్షసత్వాన్ని, దౌర్జన్యాలను అరాచకాలు, నియంతపాలనపై దుయ్యబట్టారు. చిలకపాలెం టు రాజాం ప్రధాన రహదారి రోడ్డుపై నిర్వహించే ఈ నిరసన ఉద్యమం కారణంగా కాసేపు వాహనాలకు అంతరాయం కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు బాడాన శేషగిరిరావు, వాసు, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగా, కొంచాడ అప్పలనాయుడు, అనకాపల్లి భవాని శంకర్, తమ్మయ్య గారి రమేష్ రైతు సంఘ నేతలు అనకాపల్లి రామారావు, కొండల రాజారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ రవికుమార్, టీడీపీ దళిత నేత కేత వెంకటరావు, పోలాకి బాలకృష్ణ టిడిపి యువ నేతలు అనకాపల్లి శ్రీను నాయుడు, వసుపు రెడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో : జీవో నంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కుప్పంలో చంద్రబాబునాయుడు రోడ్‌షోని అడ్డుకున్నందుకు నిరసనగా గురువారం టెక్కలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్ ఆధ్వర్యంల జీవో నెంబర్ 1ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, హనుమంతు రామకృష్ణ, మట్టా పురుషోత్తం, మామిడి రాము, మల్లా బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖర్, రేయ్యి ప్రీతీష్ చంద్ర,మెండ దమయంతి, బెహరా కాళీ, కోళ్ల వసంత్, కోళ్ల కామేష్, ఇప్పిలి జగదీష్,దల్లి ప్రసాద్ రెడ్డి, పోలాకి షణ్ముఖ్ రావు, బోరిగి సత్యం, మల్లీపెద్ది మధు, దాసరి వాసు, సబ్బి జానికిరామ్, కుజ్జా తాతయ్య, పేరా మురళి, సోదిముడి కిరణ్, గండేటి భీమారావు, మెట్ట చంద్రరావు, ధవల శ్రీను, సలాన కృష్ణారావు, పంగ వసంత్, పంగ మన్మధరావు, బమ్మిడి మురళి, బొడ్డేపల్లి లచ్చు, మక్కా శంకర్ రెడ్డి, బడే జగదీష్, కూన శ్రీను,కెల్లి శ్రీరాములు, సంపతీరావు భాస్కరావు, బగాది సునీల్, గండి చంద్రరావు, దారపు రాము, బంగారు ఆదినారా యణ, ముదిధాన ఆనంద్, లక్ష్మణరావు, యల్లా మల్లేష్, సతీష్ కొత్తూరు, పొట్నూరు చిరంజీవి, వాకాడ రామారావు, బొల్లా యోగి, యర్రబ్బాయి, టెక్కలి, నందిగాం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి కేటాయింపు

- రెండున్నర సెంట్లు చొప్పున ఐదు కులాలకు మంజూరు
- కులప్రతినిధులకు ధ్రువీకరణ భూపట్టా
- ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజానీకానికి అండగా నిలుస్తోందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శిష్టకరణ సంక్షేమ సంఘానికి, గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి, క్రిస్టియన్ కుల సంక్షేమ సంఘానికి, ఎస్‌సి కులానికి సంబంధించిన జై బీం యువజన సంఘానికి చెందిన ప్రతినిధులు తమకు సామాజిక భవనాల నిర్మాణానికి రెండున్నర సెంట్లు చొప్పున స్థలం కేటాయించా లంటూ గతంలో స్పీకర్ తమ్మినేని సీతారాం కు విన్నవించారు. ఈ మేరకు స్పీకర్ తమ్మినేని సీతారాం సామాజిక భవనాల నిర్మాణానికి అవసరమయ్యే స్థల సేకరణ చేయా లని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. భవన సముదాయాల నిర్మాణానికి అవసరమయ్యే స్థలాలను రెవెన్యూ శాఖ అధికారులు గుర్తించారు. ఈ మేరకు పట్టాలను ఆయా కుల ప్రతినిధులకు గురువారం స్పీకర్ కార్యాలయంలో సతీమణి తోగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. అన్ని కులాలకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలను వర్తింప చేస్తున్నారన్నారు. కులవృత్తులు అంతరిస్తున్న నేపథ్యంలో వాటిని నమ్ముకుని జీవిస్తున్న వారికి చేయూత నందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ప్రతిష్టింప చేసుకునేలా అన్నివర్గాల ప్రజానీకం అండదండలు అందించా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రమేష్ కుమార్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు జె కే వెక బాబు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నెరవేరిన బారువ కల!

- ప్రారంభమైన బారువ-రట్టి రహదారి పనులు
- రూ.7.36 కోట్లుతో శరవేగంగా నిర్మాణం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీ ప్రజలు ఎన్నాళ్లుగానో నిరీక్షిస్తున్న కల నెరవేరింది. బారువ నుంచి పది కిలోమీటర్ల దూరంలో గల మందస మండలం రట్టి గ్రామానికి కలుపుతూ తారురోడ్డు నిర్మాణం పనులు ఊపందుకున్నాయి. 7.36 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో తారురోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ ఇంజనీర్లు పనులు ప్రారంభించడంతో ఈ రహదారి పూర్తయితే సుమారు 30 గ్రామాల ప్రజలకు ఎంతో అనుకూలత ఏర్పడుతుంది. అంతే గాకుండా ఇదే రహదారిపై 3 కోట్ల రూపాయల వ్యయంతో కొండిరేవుపైన 14 కోట్ల వ్యయంతో మహేంద్రగిరిపైన, 1.7 కోట్లతో రట్టి గ్రామం వద్ద గెడ్డపైన వంతెనల నిర్మాణాలు కూడా చేపట్టనున్నారు. ఈ మేరకు రట్టి గ్రామం నుంచి ఇప్పటికే పనులు మొదలు పెట్టి పూర్తి చేశారు. ఈ రహదారి నిర్మాణం జరిగితే మందస మండలం ఉద్దానం ప్రాంతానికి రాకపోకలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. ఇందుకోసం బారువ ప్రజలు గ్రామ సమీపంలో కొండిరేవుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఎంతో కాలంగా చేస్తున్న ప్రయత్నాలు త్వరలోనే సఫలీకృతం కాబోతున్నాయి. ఈ మేరకు పంచాయతీరాజ్ డిఇ రామకృష్ణ, ఎఇ ధనుంజయలతో పాటు బారువ మేజర్‌పంచాయతీ సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, పంచాయతీ ఇఓ వాసుదేవరావులు కలిసి ఇటీవల బారువ నుంచి రోడ్డు మార్గాన్ని కూడా పరిశీలించారు. సర్పంచ్ రజనీకుమారి వ్యవసాయ పనులు పూర్తయిన

నేపథ్యంలో పనులు మరింత వేగవంతం చేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే సోంపేట మండలం మామిడిపల్లి, సిరిమామిడి, దున్నపూరు, ఉప్పలాం, తురకశాసనాం పంచాయతీల ప్రజలకు బారువ చేరుకునేందుకు తద్వారా సోంపేట మండల కేంద్రానికి చేరుకునేందుకు మరింత సౌలభ్యం ఏర్పడుతుంది. ఇటువంటి సౌలభ్యం కొరకు ఎంతోకాలంగా చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి రావడం, రహదారి పనులు ఊపందుకోవడంతో సర్పంచ్ రజనీకుమారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

12న యువశక్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

జనసేన పార్టీ టెక్కలి ఇన్చార్జ్ కణితి కిరణ్

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్రాన్ని వైసిపి కబంధహస్తాల నుండి కాపాడి, నిరుద్యోగ యువతకు దిశానిర్దేశం చేయడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 12న శ్రీకుకాళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, దీన్ని యువత విజయవంతం చేయాలని జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కోరారు. గురువారం యువశక్తి కార్యక్రమం పోస్టర్‌ను టెక్కలి జనసేన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం టెక్కలిలో పలు కళాశాలలో విద్యార్థులను కలిసి యువశక్తి కరపత్రాలను పంపిణీ చేసి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ జగన్ పరిపాలన వైఫల్యంతో యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటుంద న్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయకపోవడం శోచనీయమన్నారు. పవన్ కళ్యాణ్ ను తిట్టడానికే ఆయనకు మంత్రి పదవిని ముఖ్యమంత్రి ఇచ్చారని విమర్శించారు. రాష్టంలోని యువత పార్టీలకు అతీతంగా వైసిపి చేస్తున్న దోపిడిని అడ్డుకోవడానికి ముందుకు వచ్చి పవన్ కళ్యాణ్ వెంట నిలబడి యువశక్తి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్టంలో నిరుద్యోగం పెరిగిపోయి పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నాయకులు పెడడా త్రివేణి,గవరయ్య, కొత్తూరు హరి, రమేష్, కుమారస్వామి, మెట్ట నరేష్, వీర, గణేష్, శ్యామ్, సురేష్, యోగేష్, గణపతి, నాలుగు మండలాల జనసైనికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ స్థంభాలపై 'ఫైబర్ కేబుల్స్' తొలగించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : రాజుల సొమ్ము..రాళ్ళ పాళ్ళు అన్న చందాన పట్టణంలో పంచాయితీ, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణదారుల స్వంతమవు తున్నాయి. కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించాల్సిన అధికారులు మౌనం వహించటంతో ఉచితంగా ఆస్తులను సంపాదించి, తన పబ్బం గడుపుకుంటున్న వైసిపి కార్యకర్త, పొన్నాన దాలినాయుడు అక్రమాలకు, అన్యాయాలకు చెక్ పెట్టాల్సిన అవసరం వుందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలో ప్రభుత్వ స్థలాలను తన రాజకీయ పలుకుబడితో ఆక్రమణలు చేసి, శాశ్వత నిర్మాణాలు చేసుకున్న దాలినాయుడు, గత 30సంవత్సరాల నుండి సిటి కేబుల్స్‌ను విద్యుత్ స్థంభాలపై నుండి విస్తరించి, నేడు ఫైబర్ కేబుల్స్‌ను కూడా విద్యుత్ స్థంభాలపై రన్ చేసి వాడుకుంటున్నాడని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై పంచాయితీ, విద్యుత్ శాఖాధికారులను ప్రశ్నిస్తే, నామమాత్రంగా పన్నులు కట్టేవాడని, పూర్తి స్థాయిలో పన్నులు ఎప్పుడూ చెల్లించలేదని తెలిపారు. ఇలా ప్రభుత్వ, రెవెన్యూ భూములతో పాటు నిన్న సిటి కేబుల్స్, నేడు ఫైబర్ కేబుల్స్‌ను విద్యుత్ స్థంభాలపై నుండి ఏర్పాటు చేసి, పంచాయితీ నిబంధనలకు వ్యతిరేకంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకొని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దాలినాయుడుపై చర్యలు తీసుకొనేందుకు అధికారులు సాహసం చేయకపోవటం ఎంతవరకూ సమంజసమని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

దొంగ సర్టిఫికేట్‌తో ఉద్యోగం చేస్తున్న సత్యంనాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- చదవకుండానే నకిలీ సర్టిఫికేట్ సృష్టించిన ఘనుడు
- బొడ్డపాడు జెడ్.పి.హైస్కూల్‌లో చదివినట్లు టి.సి.
- హెచ్.ఎం. సంతకం పోర్జరీ..
- తప్పుడు విచారణ నివేదికలతో కాపాడే ప్రయత్నం
- జిల్లా ఎస్పీ కార్యాలయం స్పందనలో ఫిర్యాదు
- పదిహేను రోజులు గడిచినా చర్యల్లో జాప్యం
- తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చర్యలకు డిమాండ్
- విలేకర్లు సమావేశంలో ఆర్టీఐ ఉద్యమనేత అనపాన డిమాండ్

విశాలాంధ్ర -శ్రీకాకుళం: ఎటువంటి చదువు లేకుండా దొంగ సర్టిఫికేట్‌ను సృష్టించి వంట మనిషి పదవి బాధ్యతలు చేపట్టినపుడు సర్వీస్ రిజిస్టరులో నమోదుచేసి పుట్టినతేది ధృవీకరణ పత్రం కొరకు వినియోగించిన శంబంగి సత్యంనాయుడుపై క్రిమినల్ కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేయాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు డిమాండ్ చేశారు. గురువారం శ్రీకాకుళంలోని రామలక్ష్మణ జంక్షన్ వద్ద గల కామ్రేడ్ ఎస్.ఆర్.దాసరి క్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొబ్బిలి మండలం పక్కి గ్రామ కాపురస్తుడు శంబంగి సత్యంనాయుడు ఎటువంటి విద్యార్హత లేనప్పటికీ తనకుతాను సృష్టించుకున్న దొంగ సర్టిఫికేట్‌ను సర్వీసు రిజిస్టరులో నమోదు నాటి సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో వంట మనిషి పదవి బాధ్యతలు చేపట్టారు. జనవరి 31, 1985లో పక్కి వసతిగృహంలో వంటమనిషిగా విధుల్లో జాయిన్ అయినపుడు పలాస మండలం బొడ్డపాడు జెడ్.పి.హైస్కూల్‌లో 7వ తరగతి చదివినట్లు టి.సి. నెంబరు 712 పేరిట దొంగ సర్టిఫికేట్ సృష్టించాడు. ఆ దొంగ సర్టిఫికేట్ వినియోగించి సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేది ధృవీకరణ కొరకు వినియోగించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. గత ముప్పై ఏడేళ్లుగా వంట మనిషిగా పనిచేస్తూ ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేశారు. ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డారు. బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో సదరు ఆసామీ ఎటువంటి విద్యాభ్యాసం చేయలేదని, టి.సి. నెంబరు 712 పేరిట పిట్ట మీనమ్మ అను ఆమె చదివినట్లు పాఠశాల రికార్డుల్లో నమోదయినట్లు బొడ్డపాడు హెడ్మాస్టర్ బి.సి.వెల్ఫేర్ అధికారులకు లేఖ ద్వారా తెలిపారు. ఈవిషయంలో సీఎం కార్యాలయంకు ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. దొంగ సర్టిఫికేట్‌తో ఉద్యోగం పొంది పుట్టిన తేది ధృవీకరణ కొరకు ఆ పోర్జరీ పత్రం వాడిన విషయం విచారణ అధికారులు దాచిపెట్టి విజయనగరం జిల్లా కలక్టరును తప్పుదోవ పట్టించారు. దొంగ సర్టిఫికేట్ ద్వారా ఉద్యోగ భాధ్యతలు గత 37 ఏళ్ళుగా నిర్వహిస్తున్న ఎస్.సత్యంనాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేసి తగు తక్షణ చర్యలు చేపట్టాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు డిసెంబరు19, 2022న స్పందన కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలాస సి.ఐ.కు ఆదేశించారు. దొంగ సర్టిఫికేట్‌తో ఉద్యోగం చేస్తున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు చేపట్టవలసిన పోలీసులు నిందితుడిని పిలిచి విచారణ చేపట్టకుండా, ఫిర్యాదు దారుని పిలిచి వాంగ్మూలం నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని దొంగ సర్టిఫికేట్‌ను సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేది ధృవీకరణ కొరకు వినియోగించిన శంబంగి సత్యంనాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యద్ల గోపి,బలగ రామారావు, ఏ.ఐ.టి.యు.సి. నాయకులు చిక్కాల గోవిందరావు, పంచిరెడ్డి అప్పారావు, సీపీఐ నాయకులు చుక్క వెంకట రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉప్పాడ సూర్యనారాయణ, శ్రీరాములు, ఏ.పి.సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం నాయకులు కె.శ్రీమన్నారాయణ, సతివాడ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌లు పంపిణీ

విశాలాంధ్ర-నందిగాం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ లిపేరాడ తిలక్ అన్నారు. గురువారం స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నూతనంగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హెచ్‌వి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారని ఇచ్చినమాటకు కట్టుబడి పింఛన్ల పెంపు చేయడంతో పాటు పింఛన్లు పంపిణీలో దేశంలోనే ఆదర్శంగా నిలిచామని, సీఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరు అండగా ఉండి నిరంతరం సీఎంగా కొనసాగే విధంగా ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా పింఛన్ల పంపిణీ ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం 37 పంచాయతీలకు మంజూరైన పింఛన్లను ఆయా పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సువ్వారి వసంత కుమార్, రేగల లక్ష్మీకాంతం, పిఏసిఎస్ అధ్యక్షులు సర్లాన బైరాగి,మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు జద్యాడ జయరాం, అంబోడి విష్ణు, మండల వైయస్సార్సీపీ కన్వీనర్ తమిరి ఫాల్గునరావు మండలంలోని పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల పరిషత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువశక్తి గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువశక్తి గోడ పత్రికను ఆ పార్టీ నాయకులు బాలరాజు తదితర కార్యకర్తలు ఆవిష్కరణ చేశారు. మెళియాపుట్టీ మండల కేంద్రంలో యువశక్తి గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బాలరాజు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన రణస్థలంలో జరగబోయే సభను విజయ వంతం చేయాలని తెలియజేస్తూనే, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు నియోజక వర్గంలో గల మెళియాపుట్టిలో యువశక్తి గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజుతో పాటు, పిట్ట హరి కృష్ణ, చింతల ప్రశాంత్, కురమానా పాపారావు, పత్రీ మణికంఠ, మానిక శ్రీను, మానిక రాకేష్, మాణిక్యం రమేష్ తదతరులున్నారు.

అంగన్వాడీ ఆయాకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని చిక్కాలవలస అంగన్వాడీ కేంద్రంలో గత 41సంవత్సరాల నుండి సేవలందించి, పదవీ విరమణ అయిన ఆయా, ముంజి రమణమ్మకు గురువారం ఘనంగా సన్మానం చేశారు. అంగన్వాడీ కార్యకర్త, ఎస్.శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన సభలో పంచాయితీ సర్పంచ్, ముంజి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఆయా, రమణమ్మ అందించిన సేవలు అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బమ్మిడి శ్రీరామమూర్తి, ఐసిడియస్ సూపర్‌వైజర్, ఎస్.రమణమ్మ, ఉపాధ్యాయులు, పి.హైమావతి, డి.రూపవతి, పి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

డైట్ ఉపాధ్యాయులను అకట్టుకున్న అక్కయ్యవలస పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: మండలం అక్కయ్యవలస ఎంపీయుపీఎస్ పాఠశాల విద్యార్థులు గురువారం ఆంగ్లంలో మాట్లాడిన తీరు, నటన వంటి అంశాలు ఒమరవల్లి డైట్ ఉపాధ్యాయులకు అకట్టుకుంది. ఇటీవల ఒమరివల్లి డైట్ ప్రిన్సిపాల్, డిప్యూటీ డీఈఓ డాక్టర్ తిరుమల చైతన్య అక్కయ్యవలస ఎంపీయుపీఎస్ పాఠశాలను సందర్శించి అక్కడ పిల్లల ప్రగతిని గుర్తించారు. ఈపాఠశాలలో ఎలాంటి ప్రత్యేక కార్యక్రమాలు అమలుచేయడం ద్వారా అక్కడ పిల్లలు భయం లేకుండా ఆంగ్లంలో మంచి భాషణం అభివృద్ధి చేసుకుంటున్నారో తెలుసుకొనుటకు వైవిఏ నాయుడు, జీవి.రమణ, ఎస్పీ అనితరాణిలతో కూడిన డైట్‌టీమ్‌ను సందర్శనకు పంపడం జరిగింది. వారు పాఠశాలను వివిధ అంశాలలో పరిశీలించారు. ఆంగ్లంలో పిల్లల సంభాషణలు, ఏక పాత్రాభి నయాలు, స్కిట్స్, నాటికలుచూసి చాలా సంతృప్తి ని వ్యక్తపరుస్తు గైడ్ టీచర్ షణ్ముఖరావుని, పిల్లలను అభినందించారు. కార్యక్రమంలో సంజీవరావు, సునీల్, వైకుంఠరావు, సింహాచలం, రాములమ్మ టీచర్స్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు : ఎంపీటీసీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఒక్క వైఎస్సార్‌సీసీ ప్రభుత్వ హయాంలో మాత్రమే కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని చిన్నసాన ఎంపీటీసీ నంబాళ రాజశేఖర్ అన్నారు. ఆయన గురువారం తర్లిపేట గ్రామంలో నూతనంగా మంజూరు అయిన పించలను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లా డుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో పించనుకాని, ఎదైన పథకం కావాలంటే సర్పంచ్‌తో పాటు జన్మభూమి కమిటీ సభ్యుల ఇంటికి వందలసార్లు తిరిగిన పించను వచ్చేది కాదని, కాని వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హత ఉంటే చాలని ఏ పార్టీకి చెందిన వ్యక్తి అయని సంక్షేమ పథకాలు నేరుగా నీఇంటికి తెచ్చి అందించటం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాడరేవు శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూసర్వే ద్వారా అందరికీ న్యాయం జరుగుతుంది

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జగనన్న శాశ్విత భూహక్కు పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న భూసర్వేతో ప్రజలందరికి న్యాయం జరుగు తుందని మండలం హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెళ్లి కేశవరావు, శ్రీజగన్నాధపురం సర్పంచ్ నూక సత్యరాజులు అన్నారు. గురువారం మండలంలోగల హరిశ్చంద్రపురం, శ్రీగజన్నాధ పురం పంచాయతీలలో జగనన్న శాశ్విత భూహక్కు పథకాన్ని ఆయా గ్రామాల్లో ప్రారం భించారు. ఈసందర్భంగా సర్వేయర్లు డ్రోన్ కెమెరాల ద్వారా భూములను సర్వే నిర్వహించారు. ఎవ్వరికైనా తమ భూమికి సబంధించిన విషయంలో ఎలాంటి సమస్య ఉంటే సంబందిత పత్రాలు తీసుకువస్తే వారికి న్యాయం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో హరిశ్చంద్రపురం ఎంపీటీసీలు ఎంపీటీసీలు బగాది మాధవి దివాకర్, పూజారి సత్యం, శ్రీజగన్నాధ పురం ఎంపీటీసీ వాసు, మాజీ సర్పంచ్ ఎండ భాస్కరరావు, వార్డు మెంబర్లు, సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పనుల అంచనాలు పారదర్శకంగా ఉండాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో వేతనదారులకు పనులు కల్పించటంలో భాగంగా ఆ పనులకు సంబందించి అంచనాలను పారదర్శకంగా ఉండాలని సీనియర్ క్యాలిటికంట్రోల్ అధికారి వి.సతీష్ బాబు అన్నారు. ఆయన గురువారం మండలంలో గల గంగారం పంచాయతీ పెద్ద చింతలచెరువును పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు అంచనాలు వేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈయన వెంట జూనియర్ క్యాలిటి కంట్రోల్ అధికారులు పి.సుధాకర్ బాబు, వి.సందీప్, ఏపీవో జి. హరిప్రసాద్. ఈసీ. టి. రాంబాబు, సిబ్బంది ఎన్. గోపాలక్రిష్ణ, రవి, తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీపీ అంబటి నిర్మల శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 73 యూనిట్లు పెరటి కోళ్ళు, దాణా, మెడికల్ కిట్లు లబ్ధిదారులకు ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా సంఘ సభ్యులు అదనంగా ఆదాయాన్ని సంపాదించవచ్చునని ఈ పథకం వలన మహిళలకు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఏ పీడీ విద్యా సాగర్, ఏఎంసీ చైర్మన్ మూకళ్ళ తాతబాబు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రఘు, ఏసీ, డిపిఎం, ఏపీఎం సుజాత, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, సరోజినీ, పార్వతి, సీసీలు, వివోఏలు హాజరైనారు.

పెరుగుతున్న పండ్ల తోటల సాగు విస్తీర్ణం

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని జలుమూరు, చల్లవానిపేట, అల్లాడ, తిమ డాం, కరకవలస, మెట్టపేట, కోమనాపల్లి తదితర గ్రామా ల్లో రైతులు పండ్ల తోటల పెంపకంపై మక్కువ చూపు తున్నారు. గతం కంటే పండ్లతో తోటలు సాగు విస్తీర్ణం పెరుగుతుంది. ఒకప్పుడు పొలం గట్ల పైన పెరటి మొక్కలుగా పెంచుకునే పండ్ల మొక్కలను రైతులకు ఉన్న ఖాళీ స్థలాలతో పాటు గ్రామానికి సమీపంగా ఉన్న పొలాల్లోనూ సపోటా, జామ, మామిడి, బత్తాయి వంటి జాతుల మొక్కలు పెంచుతున్నారు.

విస్తారంగా మొక్కజొన్న సాగు

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలో ఏడాది అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు జరుగుతుంది. గత ఏడాది కంటే ఏడాది సాగు విస్తీర్ణం పెరిగిందని రైతులు చెబుతున్నారు. జలుమూరు మండలంలోని శ్రీముఖలింగం, నగరికటకం, మెట్టపేట, కొమనా పల్లి, అచ్యుతాపురం, దంపాక తిమడాం, రామకృష్ణా పురం తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. వంశధార నది తీర గ్రామాల్లో మొక్క జొన్న సాగు ఎక్కువగా ఉంది.

రైల్వే ప్రయాణికులకు శుభవార్త

విశాలాంధ్ర-ఆమదాలవలస : శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ ఆముదాలవలస పరిధిలోని ప్రయాణికు లకు ప్రత్యేక టికెట్ కౌంటర్‌ను మెట్టెక్కివలస రోడ్లో ఏర్పాటు చేసినట్లు ఎస్ ఎం ఆర్ రవి, చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ శివ శంకర్‌లు తెలిపారు. కరోనా సమయములో ఇక్కడ ఉన్న ప్రత్యేక కౌంటర్ ను మూసివేశారు. నూతన ఫుటోవర్ బ్రిడ్జి నిర్మాణంలో అక్కడ ఉన్న ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మిషన్ తొలగించారు. ఆపనులు పూర్తయిన తర్వాత ఇటీవల బుకింగ్ కౌంటర్ నిర్మాణం చేపట్టి ఏటివిఎంను గురువారం ప్రారంభించారు. ప్రయాణి కులకు అందుబాటులో కౌంటర్ ఏర్పాటు చేయడం తో స్థానిక రైలు ప్రయాణికులు ఆనంద వ్యక్తం చేశారు. దీంతో ఈప్రాంత ప్రజలకు టికెట్ తీసుకునేందుకు సౌలభ్యం ఇంకా ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి జేఈ నూకరాజు, ఎస్ఎస్పి నారాయణరావు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

మైదాన బెంతు ఒరియాలకు ఏజెన్సీ బెంతులతో ఎలాంటి సంబంధాలు లేవు

విశాలాంధ్ర-పలాస : ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న బెంతు ఒరియాలకు ఎలాంటి బంధుత్వాలు లేదా సంబంధాలు లేవని వారిని ఎలా గిరిజనులుగా పరిగణిస్తారని జిల్లా జెఏసి అధ్యక్షులు సవర రాంబాబు, ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు ప్రశ్నించారు. గురువారం రామక్రిష్ణాపురం వద్ద పవర్‌గ్రిడ్ అతిథి గృహంలో ఏకసభ్య కమిషన్ ఆనందకుమార్ శామ్యూల్‌ని గిరిజన సంఘ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కలిసి ఆదివాసీలకు అన్యాయం చేయవద్దని తమ ఆవేదనను వెల్లబుచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న బెంతు ఒరియా వారు నకిలీలు అని, వీరంతా బెంతు ఒడియా బి.సి-ఎ కులస్తులని, దానికి చారిత్రాత్మ ఆధారాలున్నాయని వివరించారు. మెమొ నెం.8422/సివి 2/2005.5 2006లో ఆగస్టు 10వ తేదీ హైదరాబాద్ ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థలు ఇచ్చిన మెమో రిపోర్టు వివరించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సవర జగన్నాయకులు, సవర రాంబాబు, రామారావు, మోహనరావు, నందులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రిదే

జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ

విశాలాంధ్ర-కంచిలి : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడమే కాకుండా అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అని స్థానిక జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ అన్నారు. కంచిలి ఏఎంసి ప్రాంగణం వద్ద గురువారం పింఛన్ పంపిణీ వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి కొత్తగా 335 పింఛన్లు మంజూరు అయ్యాయని అన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హులంద రికీ పింఛన్లు అందజేస్తున్నామన్నారు. పింఛన్ దారుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై చాలా ఆదరణ కనిపిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సీడప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి, ఎంపీపీ దేవదాస్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్, మండల వైసీపీ అధ్య క్షుడు వజ్జ మృత్యుంజయం, నాయకులు పలికిల జయరాం, లడ్డు కేశవ పాత్రో, ఇప్పిలి కృష్ణారావు, అనాది దోలాయి, సర్పంచులు గణప సింహాచలం, వై.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వనికి రోజులు దగ్గరపడ్డాయి

ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ అశోక్

విశాలాంధ్ర-కవిటి: వైసీపీ రోజులు దగ్గర పడ్డాయని, ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉన్నాయని ఇచ్ఛాపురం నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. కుప్పం నియోజకవర్గంలో తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ, చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుప్పంలో చంద్రబాబు నాయుడు అడ్డుకోవడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టుగ నుండి కవిటి వరకు ర్యాలీగా చేరుకొని మండల కేంద్రంలో నిరసన తెలుపుతూ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి ప్రభుత్వ మోసపూరిత జీవోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఇంతవరకు ఏ ప్రభుత్వాలు ఏ ముఖ్యమంత్రి చేయని అరాచకాలు సృష్టిస్తున్నారని అందుకే ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వనికి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రోజులు దగ్గిరపడ్డాయని ఆటలిక చెల్లవని ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. వెంటనే మోసపూరిత జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పి.కృష్ణారావు, బెందాళం రమేష్, ఎస్ వి రమణ, చిత్రాడ శ్రీను, సాడి సహదేవ్ రెడ్డి దక్కత ఢిల్లీరావు, కొర్రయి వాసుదేవరావు, ఆశి లీలారాణి, మని చంద్ర ప్రకాష్, సంతోష్ పట్నాయక్, పూర్ణ, బాసుదేవ్ రౌలో, పి.సంతోష్, లక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోలను రద్దు చేయాలి : టీడీపీ వినూత్న ర్యాలీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రతిపక్షాల గొంతు నొక్కిందుకే చీకటి జీవోలు తెచ్చారని ఆ జీవోలను వెంటనే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల, పట్టణ పార్టీ నాయకుల నేతృత్వంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్మించి కళ్ళకు గంతులు కొట్టుకొని వినూత్న ప్రదర్శన చేశారు. చంద్రబాబు నాయుడు కు వస్తున్న ప్రజాధరణం చూసి వార్వలేక జీవో నంబర్ ఒకటి విడుదల చేశారని అన్నారు. ఆ జీవోను రద్దు చేసినంతవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బ్రిటిష్ కాలం నాటి విధానాలు వైసీపీ ప్రభుత్వం కొనసాగిస్తుందని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ ప్రతిపక్షాలపై పోలీసులను ఉసిగొలుపుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని ఆ భయంతోనే ఇటువంటి జీవోలను అమలు చేస్తున్నారని దుయ్యపట్టారు. టిడిపి కార్యాలయ కార్యదర్శి మొగల్వలస రమేష్, మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, ప్రధాన కార్యదర్శి సనపల దిల్లేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, భాస్కర్ రావు, బెండి రామ్మోహన్రావు, గొందు రమణ మూర్తి, సనపల చెల్లం నాయుడు, అప్పారావు రవి సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

చీమలవలసలో తాండవిస్తున్న అపారిశుద్ధ్యం..!

- దుర్గంధంతో ప్రజలు అవస్థలు
- మురుగు కాల్వలు లేక ఇక్కట్లు
- పారిశుధ్యంపై దృష్టిసారించని అధికారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలోని చీమలు వలస వీధులలో మురుగు కాల్వలు లేక అపరిశుధ్యం రాజ్యమేలుతోంది.ఈ వీధుల్లో ప్రయాణం చేయాలంటే ముక్కు మూసుకుని వెళ్ళాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టినప్పటికీ మురికి కాలువలు లేక ఎక్కడికక్కడే నీరు చెత్త పేరుకుపోయి మురికి కూపంగా మారింది. పంచాయతీలకు వచ్చే నిధులను మౌలిక వసతులకు వినియోగించాల్సి ఉండగా పాలకులు అధికారులు సమన్వయ లోపంతో దుబారా ఖర్చులకు వినియోగిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. పారిశు ధ్యం మెరుగుపరిచేందుకు గ్రామస్థాయి ప్రతిపాదనలు చేయాల్సి ఉండగా ఆదిశగా అభివృద్ధి కనిపించడం లేదు. పారిశుధ్య సమస్య ప్రజలకు ఇబ్బంది పెడుతున్నప్పటికీ ప్రజారోగ్యం కూడా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. వీటి నుండి వెలువడే దుర్గంధంతో ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. నిత్యం రోడ్డుపై మురుగు నీరు ప్రవహించి సిమెంట్ రోడ్డు నాసిపడుతుంది. దీంతో వాహనదారులకు కూడా ప్రమాదాలు ఎదురవుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ మండల స్థాయి, గ్రామ సచివాలయస్థాయి అధికా రులు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం సచివాలయానికి 20 లక్షలు గ్రామాల మౌలిక వసతుల కోసం కేటాయించినప్పటికీ ఆ నిధులతో కూడా కనీస పనులు చేపట్టడం లేదు. గడపగడపకు మన ప్రభుత్వం పేరున వచ్చే వినతులను పరిష్కారం చేసేందుకు ఈ నిధులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు సచివాలయ సిబ్బంది మండలాధికారులకు తెలియజేయాల్సి ఉంది. ఈవోపీఆర్డి బాధ్యతలు పెరిగిపోవడంతో అన్ని గ్రామాల్లోనూ పారిశుధ్యం పడకేసింది. కనీస పరివేక్షణ లేక గ్రామాలు మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. కాలువలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని, గ్రామానికి అవసరమైన కనీసం మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

జీవో నెంబరు-1ని రద్దు చెయ్యాలి

విశాలాంధ్ర-బూర్జ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయ్డు ప్రజా బాహుళ్యంలో తిరగకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ కూన రవికుమార్ ఆదేశాలు మేరకు జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని టీడీపీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జీవో నెంబర్ ఒకటి కాపీలను తగలబెట్టారు.ఈ కార్యక్రమంలో ఆమదాలవలస తెలుగు యువత అధ్యక్షులు లంక జగన్నాధ నాయుడు, బూర్జ ఎంపీటీసీ పోలినాయుడు, సర్పంచ్ ప్రతినిధులు గోపి మాస్టర్, గణపతి ,మండల టీడీపీ అధ్యక్షులు వారాడ రాంబాబు సీనియర్ నాయకులు జల్లు పోలినాయుడు, కడగల కృష్ణ, గోపి, గోవింద రావు, ఆదినారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు మామిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మిగులు బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండల ప్రజా పరిషత్ 22- 23 సంవత్సరానికి సంబంధించిన సవరణ మిగులు బడ్జెట్ తో పాటు కాంచన బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గురువారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బడ్జెట్ ఆమోదం తెలిపారు. మండల ప్రజా పరిషత్ యొక్క సాధారణ నికర నిధుల సవరణ బడ్జెట్ రూ 99006/- మిగులు చూపించి, 2023-2024 అంచనా బడ్జెట్ రూ 4062240 నికర రాబడులు పొందుపరిచారు. సాధారణ నిధి రాబడి, వ్యయం లను సభ్యులు ఆమోదం తెలిపారు. కొర్లకోట ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు బడ్జెట్లో అంకెల గారడీయేగాని గ్రామాల్లో అభివృద్ధికి వినియోగించిన దాఖలాలు లేవని నిలదీశారు. మార్చి ఆర్థిక సంవత్సరం వచ్చేసరికి నిల్వ చూపించడమే కానీ ఏ పనికి ఎంత వినియోగించారు, కులాల సంక్షేమానికి, అభివృద్ధి పనులకు కేటాయించిన కేటాయింపులు ఎక్కడ ఖర్చు పెట్టారు అని నిలదీశారు. ఎంపీడీవో సమాధానం ఇస్తూ అన్నివర్గాల వారికి ముఖ్యమంత్రి బటన్ నొక్కి లబ్ది చేకూరుస్తున్నారని వివరించారు. బటన్ నొక్కడం కానీ అభివృద్ధికి నిధులు కేటాయింపు లేదని సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా రాశి ఇవ్వాలని ఎంపీపీ శారదమ్మ కోరారు. వార్షిక ప్రణాళిక నిధులు, తలసరి ఆదాయం, సీనరైజ్, భూ రిజిస్ట్రేషన్ ఫీజులు జనాభా ప్రాతిపదికన అందినప్పటికీ గ్రామాలలో అభివృద్ధి కానరావడం లేదని సభ్యులు ఆవేదం చెందారు. నవంబర్లో బడ్జెట్ ప్రతిపాదనలు చేసి డిసెంబర్ నాటికి జిల్లా పరిషత్ కార్యనిర్వాహక అధికారికి అందించాల్సి ఉండగా జనవరిలో ప్రతిపాదన చేసి అందించడంపై ఆర్థిక వేత్తలు పెదవిరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోవిందరావు అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చింతాడ వ్యాఖ్యలకు సూర్యనారాయణ మండిపాటు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : వైసీపీ నాయుకుడు చింతాడ రవి వ్యాఖ్యలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివ్వాలా సూర్యనారాయణ మండిపడ్డారు. వైసీపీ శవ రాజీకీయాలు ప్రజలకు తెలుసునని. చంద్రబాబు ప్రజా ఆదరణ చూసి తట్టుకో లేక ఇలాంటి వాక్యాలు చేస్తున్నారని, బాధ్యత విస్మరించి చీకటి జివోలు చేస్తున్నారని అన్నారు. మీకు నచ్చినట్టు మీరు చట్టాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూణి చేస్తుంటే చూస్తూ ఊరుకొనేది లేదని అన్నారు. న్యాయం కోసం పోరాటాలు చేయటానికి టీడీపీ పార్టీ ఎప్పుడు వెనుకాడదని, నేరస్తులెవరో రేపు ప్రజలే నిర్ణయిస్తారని, ప్రజలు ప్రతివిషయాన్ని గమనిస్తున్నారని అన్నారు.

ముఖలింగేశ్వరస్వామి ఆభరణాలు పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : శ్రీముఖలింగేశ్వర స్వామివారి బంగారం, వెండి అబరణాలను రాజమహేంద్రవరం నుంచి వచ్చిన జువెలరీ వెరిఫికేషన్ అబ్జర్వర్ జెవీవో ఏవీ దుర్గాభవానీ గురువారం తనిఖీలు చేశారు. ఈమె శ్రీముఖలింగేశ్వరస్వామివారి వెండి బంగారు ఆభరణాలను తూకం వేసినట్లు అలయ ఇ.వో ప్రభాకరరావు తెలిపారు. అన్ని ఆభరణాలు సక్రమంగా ఉన్నట్లు ఆమె గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్ద లింగన్న, పంచాది ప్రబాకరావు, అలయ అధికారులు ఉన్నారు.

మాట తప్పని నేత జగన్

విశాలాంధ్ర-కవిటి : రాష్ట్రంలో మాట తప్పని మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని దూగాన పుట్టుగ సర్పంచ్ భద్రాచలం, నెలవంక సర్పంచ్ గౌతమి కుమారుమోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం దూగానపుట్టుగ పంచాయతీ పరిధిలో మంజూరైన నూతన పింఛన్లను సర్పంచ్ భద్రాచలం చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వజ్జ గిరి బాబు,కార్యదర్శి చిన్నారి,వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెలవంకలో... నెలవంక గ్రామపంచాయతీ లో కొత్తగా మంజూరైన పింఛన్ ను సర్పంచ్ గౌతమి కుమారు మోహన్ రెడ్డి,ఎంపీటీసీ రోజా చిన్నారెడ్డి, ఆర్బికే చైర్మన్ దువ్వ కృష్ణారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద, ప్రతిభ విద్యార్థులకు బిగ్ హెల్ప్ దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నౌపాడ గ్రామానికి చెందిన ప్రతిభ, నిరుపేద, అనాధ విద్యార్థులకు 15 మందికి బిగ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు, ప్రతి నెలవారీ పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ఈనెల పండగ సందర్భంగా దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో 12000 రూపాయల వస్తువుల పంపిణీ జరిగిందని ప్రాజెక్ట్ చైర్మన్ సివిరాజు, డైరెక్టరు యల్. జయకృష్ణారెడ్డి, కె.గోపాలకృష్ణ తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు దాశరధి పాల్గొన్నారు.

పంచాయితీల్లో పారిశుధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం, బోరుభద్ర గ్రామాల్లో గురువారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పరపటి సునీత రెడ్డి, బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మేఘవరంలో కాలువలలు కూడికలు తీయించి చెత్తను దూరంగా వేయించారు. అలాగే బోరుభద్రలో గ్రామంలోపాటు గ్రామం చివరిలో ఉన్న స్వర్గధామం వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో, ఆయా పంచాయితీల కార్యదర్శులు, వార్డు సభ్యులు ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలి : డీటీసీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఉపరవాణా కమీషనర్ సిహెచ్. శ్రీ దేవి అన్నారు. గురువారం నైర వ్యవసాయ కళాశాలలో రహదారి భద్రతపై అవగహనా సదస్సు కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్. డి. శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీసీ మాట్లా డుతూ విద్యార్థినీ, విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు రహదారి నియమాలు పాటిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండి విలువైన జీవితాలు నిలుపుకొని మంచి పౌరులుగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సబ్ఇన్స్పెక్టరు ఆర్.శంకరరావు, ఎంవిఐ. జి. శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రెండు చక్రాల వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అలాగే నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకొని అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి డివిజనల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు కె. జాన్. విక్లిఫ్, ఆర్.గణపతిరావు, పి. పోలినాయుడు, పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్, కళాశాల అధ్యాపకులు డాక్టర్.ఎ. ఉపేంద్రరావు, డాక్టర్.జి.మోహన్‌నాయుడు, డాక్టర్. సన్యాసి దుర్గా, డాక్టర్.ఎస్. రమేష్ బాబు, డాక్టర్ ఎస్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి ఆరోగ్యం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పోలాకి: వ్యక్తి మానసికంగా ఎదుగుటకు విద్య ఎంత అవసరమో ఆరోగ్యం కూడా అంతే అవసరమని పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి నల్లి రవికుమార్ అన్నారు. గురువారం ఈదులవలస ఆదర్శ మోడల్ పాఠశాలలో వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడారు. పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈదుల వలస మోడల్ స్కూల్ మరియు కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోజనానంతరం విద్యార్థిని విద్యార్థులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మాత్రల పంపిణీ అనంతరం విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తనిఖీ చేస్తూ చిరు వ్యాధులు చికిత్స కార్యక్రమాన్ని చేపట్టారు.ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల ఆవశ్యకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి పైడి ప్రవీణ ఆరోగ్య సిబ్బంది ఆరాధన, వెంకటరావు, లక్ష్మి, మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాద బాధితురాలికి సర్పంచ్ పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం పలాసపురం గ్రామానికి చెందిన లావేటి సావిత్రి ద్విచక్ర వాహనంపై నుంచి జారిపడి తలకు తీవ్రమైన గాయం కావడంతో ప్రస్తుతం శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు మండల వైసిపి అధ్యక్షుడు, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు శ్రీకాకుళంలోని ఆసుపత్రికి వెళ్లి గురువారం పరామర్శించారు. వైద్యులను కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.